# సీతమ్మతో బతుకమ్మ సంబురాలు

- 6వ వార్డు నందు పండగ వాతావరణంలో బతుకమ్మ చీరెల పంపిణీ
- మహిళలకు అందజేసిన కొత్తగూడెం మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ



**శామ్, అక్టోబర్06(కెరటం ప్రతినిధి)**

తెలంగాణలో కన్నుల పండుగగా నిర్వహించుకునే బతుకమ్మ పండగను పురస్కరిం చుకుని ప్రతియేటా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నందు మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో పండగ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న అనేక కార్యక్రమాలలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వలన పేదింటి మహిళలు పండుగ రోజున కొత్త చీర ధరించుకునే అవకాశాన్ని కల్పించడంతో పాటుగా చేనేత కార్మికులకు చేతి నిండా ఉపాధి కల్పించి కార్మికుల జీవితాలలో కాంతులు నింపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యక్రమాలు, దేశంలోని అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దాదాపుగా 20 రకాల రంగులతో కూడిన బతుకమ్మ చీరలు రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయడం వలన పేదింటి ఆడపడుచులు ఎంతో సంతోషంతో బతుకమ్మ సంబరాలు చేసుకుంటారన్నారు. కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 25000 చీరలు వచ్చాయని వాటిని రేషన్ షాపుల వారిగా ఆహార భద్రత కార్డులలో ఉన్నటువంటి 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులను లబ్ధిదారులుగా గుర్తించి ప్రతి ఒక్కరికి పంపిణీ నిర్వహించే విధంగా 36 వార్డులో పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి పంపిణీ చేయడంతో పాటుగా, వచ్చేటటువంటి లబ్ధిదారులకు ఎటువంటి అటంకాలు కలగకుండా తగు ఏర్పాట్లను మునిసిపాలిటీ నుండి చేయడం జరిగిందని వారు అన్నారు. ఎన్నో రకాల సంక్షేమ



పథకాలు, చక్కటి కార్యక్రమాలతో తెలంగాణ అభివృద్దే ద్వేయంగా కఠోర దీక్షతో బంగారు తెలంగాణ నిర్మాణ దిశగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి మరొక్కసారి కూడా గులాబీ జెండా రాష్ట్రంలో మరియు కొత్తగూడెం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని వారు అన్నారు. చీరల పంపిణీ కార్యకమానికి లబ్ధిదారులుగా విచ్చేసిన ఆడపడుచులు అందరూ బతుకమ్మ చీరలు ధరించి ముఖ్యమంత్రికి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుకి, గౌరవ చైర్ పర్సన్ సీతాలక్ష్మీకి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ సీతాలక్ష్మి కూడా బతుకమ్మ చీరను ధరించి లబ్ధిదారులతో పాటుగా వారి సంతోషాన్ని తెలియపరుస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.










# తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంట్లో ఆనందం
- స్వరాష్టంలోనే బతుకమ్మకు ప్రాధాన్యం
- తెలంగాణ రాష్ట ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- మణుగూరులో బతుకమ్మ చీరలు పంపిణీ

**శామ్, అక్టోబర్06(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంట్లో చీరెను అందజేసి పండుగ ఆనందాలు నింపుతున్నారని, స్వరాష్ట్రంలోనే బతుకమ్మకు ప్రాధాన్యం దక్కిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలోనే బతుకమ్మ పండుగకు ప్రాధాన్యం పెరిగింది అని, సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మను చేసుకున్నామని పేర్కొన్నారు ఏటా ఆడబిడ్డలకు చీరలు అందిస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ గారు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు, సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ గా మార్చుతున్నారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సర్కార్ హయాంలో ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుంది అని అన్నారు.



# పంచాయతీలకు ప్రభుత్వం పెద్దపీట

- గ్రామ పంచాయతీ భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి
- చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి
- నందా తండా గ్రామ పంచాయతీ నూతన భవనం శంకుస్థాపన

**శామ్, అక్టోబర్06(కెరటం ప్రతినిధి)**

పంచాయతీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేయడం ఆనందదాయకమని, గ్రామ పంచాయతీ నూతన భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలని చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి తెలిపారు. చుంచుపల్లి మండలంలోని నందా తండా గ్రామ పంచాయతీలో ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుంచి మంజూరైన గ్రామ పంచాయతీ నూతన భవనము శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా చుంచుపల్లి ఎంపిపి బాదావత్ శాంతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన భవనాలను మంజూరు చేయడం ఆనందదాయకమన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసుకుని, గ్రామ పంచాయతీలను ప్రారంభించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల. చంద్రశేఖర్, జెడ్పీ సీఈవో మెరుగు విద్యాలత, ఎంపిడిఓ మందా మంగమ్మ, ఎంపిఓ గుంటి సత్యనారాయణ, సర్పంచ్ మాలోత్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి జర్పుల రవి, గ్రామ పంచాయతీ పాలక మండలి, గ్రామస్థులు పాల్గొన్నారు.

